LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM    Visit Internet Edition @ www.zaminryot.com "e-mail  editor@zaminryot.com"

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు    సంపుటి : 72    సంచిక : 27    6.7.2001    శుక్రవారం    14 పేజీలు    విడిప్రతి : రూ.2.00లు    [illegible] : నెల్లూరు [illegible]

D.R. UTTHAMA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యాని, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

# వారిలో ధన పైత్యం...

# వీరికి పక్షవాత రోగం!

నెల్లూరు జిల్లాలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగుతున్న తీరు విచిత్రంగా, మరీ పచ్చిగా చెప్పాలంటే వికారంగా వుంది. గతంలో మనం చూసిన ఎన్నికలకు, వీటికి పోలికే లేదు. ఇటువంటి ఎన్నికలు భవిష్యత్తులో కూడా చూడవల్సి వస్తే మాత్రం అంతకంటే దురదృష్టం వేరొకటి వుండదు.

జిల్లా రాజకీయాలలో ధన ప్రభావం ఎంతగా శృతిమించి పోయింది తెల్సుకోవడానికి ఈ ఎన్నికలు ఒక ప్రత్యక్ష నిదర్శనం. జె.కె.రెడ్డి, మాగుంట సుబ్బరామరెడ్డి వంటి వారు చాలా కాలం క్రితమే ఎన్నికలలో డబ్బు వెదజల్లడం ఎట్లాగో రుచి చూపించారు. మొన్నటి శాసనసభ ఎన్నికలలో ఆదాల ప్రభాకరరెడ్డి, బొల్లినేని కృష్ణయ్య దాన్ని వ్యవస్థీకృతం చేశారు. ఇప్పుడు దాదాపు అందరు తెలుగుదేశం నేతలు నోట్లు విసిరి ఓట్లు కొల్లగొట్టే విద్యలో నేర్పరితనం ప్రదర్శిస్తున్నారు. ఇంత పచ్చిగా, ఇంత పబ్లిక్‌గా, ఇంత నగ్నంగా, ఇంత వికృతంగా రూపాయలతో రాజకీయం చేయడం నమ్మశక్యం కావడం లేదు. ఒక ప్రక్క ద్రవ్యాన్ని ద్రవం వలె ప్రవహింపచేసే తెంపరితనం, మరొక ప్రక్క అధికార మదం ప్రదర్శించడానికి వెనుకాడని బరితెగింపు, ఇంకొక ప్రక్క గెల్చి తీరాలన్న పట్టుదల తెలుగుదేశం వాదులలో ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి.

### కొండాపురం పశువుల బేరం

ఈ ధోరణికి ప్రబల నిదర్శనం కొండాపురం జిప స్థానం ఏకగ్రీవం చేసుకోవడం. జిప ఛైర్మన్‌గా మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి నుంచి వరం పొందిన బీద రవిచంద్ర ఇక్కడ తెలుగు దేశం అభ్యర్థి. గెలుపు సులభమని బోగోలు నుంచి వలస వెళ్లాడు రవిచంద్ర. అయితే ఎన్నికల ప్రయాస లేకుండా కాంగ్రెస్ వాదులను టోకున కొనుగోలు చేసి ఏకగ్రీవంగా గెల్చిపోయాడు. జిల్లా మొత్తం మీద కాంగ్రెస్ పార్టీని కృంగదీసింది ఈ పరిణామం. కావలి మాజీ ఎమ్మెల్యే కలికి యానాదిరెడ్డి గారి సామంతు రాజ్యం ఇది. శివుడాజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టనట్లు, తాను సంజ్ఞ చేయకుంటే కాంగ్రెస్ కాకి సైతం కదలలేదన్న వెర్రి నమ్మకం ఆయనది. స్థానిక కాంగ్రెస్ పాత కాపు జొన్నలగడ్డ రామానాయుడ్ని అంతే వెర్రితనంతో నమ్మి, టిక్కెట్ చేతిలో పెట్టాడు. కాని నమ్మిన నాయుడుగారు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి డబ్బుకు అమ్ముడు పోయాడు. సంతలో పశువులను బేరం చేసినంత సులభంగా కొండాపురం కాంగ్రెస్ నర పశువులను కొనేశాడు బీద రవిచంద్ర. కావలిలోని కావ్య ఎస్టేట్ అనే వ్యాపార భవనంలో రెండు రాత్రులు జరిగాయి ఈ నర పశువుల బేరసారాలు. మొదట రామానాయుడు పది లకారాలు లాభపడిపోయాడు; ఆ తర్వాత అభ్యర్థి కొండయ్య రేటు అందులో సగానికి కుదిరింది; మిగిలిన డమ్మీ అభ్యర్థులు చాలా చవకగా ఒక్కొక్కరు 50వేల లెక్కన తీసుకుని సంతోషపడిపోయారు. కొసరుగా మంత్రిగారు రామానాయుడుకు తన కాంట్రాక్టు పనులలో కొంత అవకాశం ఇప్పిస్తానని మాట ఇచ్చాడట. బేరం కుదిరి, బయానా సొమ్ము పుచ్చుకుని, నెల్లూరుకు వచ్చి నామినేషన్ను విత్‌డ్రా చేసే వరకు ఒక్క కాంగ్రెస్ వాది కూడా పసికట్టలేక పోయాడు. కావలిలోనే వుండిన యానాదిరెడ్డి పరిస్థితి అంతే. విత్‌డ్రాయల్ జరిగిపోయిన తర్వాత బాంబు వలె పేలింది వార్త. కాంగ్రెస్ వాదులు మానసికంగా కృంగి, కూలబడిపోతే; దేశంలో విజయోత్సాహం పెల్లుబికింది.

పాతికేళ్లకు పైగా రాజకీయ చరిత్ర కల్గి, ఒకసారి సమితి అధ్యక్షుడుగా కూడా పనిచేసిన జొన్నలగడ్డ రామానాయుడు వంటి వ్యక్తి ఇంత సులభంగా మానాన్ని తాకట్టు పెట్టి, సంతలో పశువు కంటే హీనంగా అమ్ముడుపోయే పరిస్థితి వచ్చిందంటే - జిల్లా రాజకీయాలలో ధన ప్రభావం ఎంత వికృతంగా పాతుకపోతున్నదో అర్థం చేసుకోవచ్చు.

### ఆ తర్వాత ఎన్ని ప్రయత్నాలో...

ఈ వార్త చెవిన పడగానే అందరు తెలుగు దేశం నేతలలో ఆశలు [illegible]. కాంగ్రెస్ వాదులను కొనడం ఇంత సులభమన్న సంగతి తమకు ఆలస్యంగా తెల్సినందుకు చింతించారు వారు. దానితో చివరి నిముషంలో చాలా చోట్ల కొనుగోలు బేరాలు జరిగాయి. సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొంత వరకు సఫలీకృతుడైనాడు. తోటపల్లిగూడూరు మండల అధ్యక్షుడుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తలమంచి శ్రీనివాసులు చంద్రమోహన్ వలలో పడిపోయాడు. చాలా చవక రేట్ - కేవలం లక్ష రూపాయలకు అమ్ముడు పోయింది ఈ నర పశువు. ఇందుకూరుపేట మండలం రావూరు మండల స్థానం కాంగ్రెస్ అభ్యర్థి చేత కూడా నామినేషన్ ఉపసంహరింప చేశాడు చంద్రమోహన్ రెడ్డి. అయితే దాని వెల ఎంతో తెలియదు. గ్రామ రాజకీయాలు పని చేసినట్లున్నాయి ఇక్కడ. ఇంకా చాలా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థుల విత్‌డ్రాయల్స్‌కు ప్రయత్నం జరిగింది కాని - సమయం చాలక పోవడంతో ఫలించలేదు. ఒక్క రోజు ముందు అయి వుంటే సర్వేపల్లి, కోవూరు నియోజక వర్గాలలో సగం మంది కాంగ్రెస్ అభ్యర్థులు లక్షాధికారులై

తరువాయి 8వ పేజీలో

### కాంగ్రెస్ ఖాయం

ఉదయగిరి, మర్రిపాడు, దగదర్తి, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, ఆత్మకూరు, అనంతసాగరం, నెల్లూరు రూరల్, పొదలకూరు, సైదాపురం, పెళ్లకూరు, ఓజిలి, వాకాడు, తడ, డక్కిలి

### దేశం స్వంతం

దుత్తలూరు, కొండాపురం, జలదంకి, వింజమూరు, కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు, ఇందుకూరు పేట, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, సూళ్లూరు పేట, నాయుడు పేట, వెంకటగిరి, బాలాయపల్లి, గూడూరు రూరల్, చిల్లకూరు, కోట

### పోటీ తీవ్రం

సీతారాంపురం, వరికుంటపాడు, కలిగిరి, కావలి, బోగోలు, ఎఎస్‌పేట, వెంకటాచలం, చేజర్ల, కలువాయి, రాపూరు, మనుబోలు, దొరవారి సత్రం, చిట్టమూరు.

జిల్లాలోని మొత్తం 46 జిల్లా పరిషత్ సభ్యుల ఎన్నిక అంచనా ఇదీ. ఇప్పటి వరకు తెలుగుదేశం బాగా ముందంజలో వుంది. 18 స్థానాల వరకు వారి గెలుపు ఖాయం అయినట్లై లెక్క. కాంగ్రెస్ సంఖ్య 15 దాటడం లేదు. పోటీ తీవ్రంగా వున్న 13 స్థానాలలో తెలుగుదేశం ఆరింటిలోను, కాంగ్రెస్ ఏడింటిలోను ముందడుగులో వున్నట్లు కన్పడుతున్నాయి. జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి గెల్చుకోవడానికి కనీసం 24 మంది సభ్యులు కావాలి. ఆ అదృష్టవంతులెవరో ఇప్పుడే చెప్పలేము. తీవ్రంగా పోటీ జరిగే స్థానాల ఫలితాలను బట్టి ఛైర్మన్ పదవి ఆధారపడుతుంది.



# స్వచ్ఛందసేవ - డబ్బుకే యావ!

స్వచ్ఛంద సేవ ముసుగులో జిల్లాలో బోగస్ సంస్థలను ఏర్పాటు చేసిన పెద్దలు నాలుగు కోట్ల రూపాయల మేర వివిధ గ్రాంటులను గుట్టుచప్పుడు కాకుండా స్వాహాచేశారు. ఈ విధంగా స్వాహా చేసిన వారిలో నెల్లూరు జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి నేత ఒకరు స్థాపించిన సంస్థలుండడం విశేషం. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వ నేతృత్వంలో నడిచే నెహ్రూ యువ కేంద్రానికి విడుదల చేసిన 10లక్షల రూపాయల నిధులు సైతం గుటకాయ

## నెల్లూరులో 4 కోట్ల స్వాహా

స్వాహా అయ్యాయి. జిల్లాలో పదుల సంఖ్యలో వున్న స్వచ్ఛంద సంస్థలకు కేంద్రంలోని సామాజిక న్యాయశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్, కపార్ట్, మహిళా కార్పొరేషన్, నేడార్ట్, రాష్ట్రీయ మహిళా కోష్ సంస్థల ద్వారా నిధులు మంజూరవుతాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఈ విధంగా జిల్లాకు 30కోట్ల 60లక్షలు మంజూరైనట్లు తెలిసింది. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు డ్యాటీస్, చైతన్యజ్యోతి, నెహ్రూ యువకేంద్రాలకు 10లక్షల చొప్పున

కొరవ 13వ పేజీలో



దోగోలులో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జడ్పీటిసి అభ్యర్థి వంకి పెంచలయ్య, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కోటంరెడ్డి విజయకుమార్‌రెడ్డి, సురేష్, గోపాలరెడ్డి ప్రక్కన వున్నారు.

# కళ్లు తిరుగుతున్న ఎక్సైజ్ మామూళ్లు

ఎక్సైజ్, పోలీసు అధికారులను లంచాలతో మేపేందుకు మద్యంలోని వివిధ రకాలను ఎంఆర్‌పి రేట్లకు మించి అమ్ముతున్నట్లు బ్రాందీ షాపుల యజమానులు చెబుతున్నారు. బ్రాందీషాపుకు దరఖాస్తు ఇచ్చే సమయంలో తీసుకొనే లంచం మొదలు ప్రతి దశలో లంచాలివ్వనిదే షాపు నడపలేమన్నది బ్రాందీ షాపు యజమానుల వాదన. నరసింహ కొండ వద్ద వున్న స్టాక్ పాయింట్ నుంచి తెచ్చే ప్రతి మద్యం పెట్టెకు ఇక్కడ పనిచేసే సిబ్బందికి 20 రూపాయల వంతున లంచం చెల్లించడంతో ఈ లంచాల తంతు మొదలవుతుందట. నెల్లూరు టౌన్‌లోని ఒక్కొక్క బ్రాందీ షాపు నిర్వాహకులుఎక్సైజ్ శాఖాధికారులకు నెలకు 30వేలు, గూడూరు, కావలి పట్టణాలలో అయితే 20వేలు, మండల కేంద్రాల్లో షాపులకు 16వేలు లంచం మామూలుగా ఇవ్వాలట. ఒక్కొక్క బ్రాందీ షాపు వారు ఇచ్చే మామూళ్లలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ 5000 రూపాయలు, ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి 2,500 రూపాయలు, స్పెషల్

## లక్షణంగా లక్షలు స్వాహా చేస్తున్నారు

టాస్క్ ఫోర్స్ సిబ్బందికి 250 రూపాయలు, ఎక్సైజ్ పోలీసులకు 500 రూపాయలు, జిల్లా స్క్వాడ్‌కు 1500 రూపాయలు లెక్కన పంచుకొంటారట. ఈ లంచాలు పంచుకొనే నిష్పత్తిలో ఎక్సైజ్ సిఐకితక్కువ అనుకొంటే లక్షా 20వేలు, ఎస్ఐకి 70వేలు ముడుతుందట. ఇవిగాక షాపు లైసెన్సు రెన్యువల్‌కు 30వేలు, ఎక్సైజ్ ఆఫీసు సిబ్బంది మామూళ్లు వసూలు చేస్తారట. ఇటీవల మంజూరు చేసిన బార్ అండ్ రెస్టారెంట్‌కు ఒక్కొక్కదానికి ఎక్సైజ్ సిబ్బంది లక్ష రూపాయల లెక్కన మామూళ్లు తీసుకొన్నారట. వివాదాస్పదమైన గూడూరులోని బార్ అండ్ రెస్టారెంట్‌కు 3 లక్షలు లంచంగా తీసుకొని మంజూరు చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనా బ్రాందీ షాపుల వారు నెలసరి మామూళ్లు అధికారులకు చెల్లించడం ఆలస్యమైనా, మామూళ్లు తగ్గించి ఇచ్చినా ఆ షాపుల వారిని కేసులతో ఎక్సైజ్ సిబ్బంది రాచిరంపాన పెడతారట. ఎక్సైజ్ సిబ్బంది జీతానికి పదింతలు లంచాలుగా మెక్కుతూ ఎక్కడ దాస్తున్నారో? అవినీతి నిరోధక శాఖ ఏం చేస్తుందబ్బా? *

# పోలీసు ప్రతిష్ట పెరిగింది

ప్రజల సమస్యలను పరిష్కరించి వారి హృదయాలలో చోటు సంపాదించుకోవడంలో జిల్లా పోలీసు శాఖ ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నదని పోలీసు కంప్యూటర్ సర్వీసు మరియు హ్యూమన్ రైట్స్ సెల్ ఇన్‌ఛార్జ్ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఎస్వీ రమణమూర్తి చెప్పారు. పోలీసు అతిథి గృహంలో రిసెప్షన్ వ్యవస్థలో చక్కని ప్రతిభ కనపర్చిన పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు ఇచ్చి వారినుద్దేశించి మాట్లాడారు. నేను ఇక్కడ ఎస్పీగా పనిచేశాను. జిల్లాలో పలు సామాజిక రుగ్మతలున్నాయి. వాటిని తొలగించుకొనేందుకు ప్రజలే ముందుకు వచ్చి పలు జటిల సమస్యలను సైతం సెంట్రల్ కంప్లయింట్ సెల్‌లో ఫిర్యాదులు నమోదు చేయించుకోవడం స్వాగతించతగ్గ పరిణామం. పోలీసు శాఖలో ప్రస్తుతం విధులు మారాయి. వీటికి అనుగుణంగా సిబ్బంది పనితీరు మారాలి. పోలీసుల విధి నిర్వహణలో

## నెల్లూరుసంగతులు

ప్రజలను కూడా భాగస్వాములను చేసేందుకు మైత్రి కమిటీలు ఏర్పాటు చేసాం. ప్రజలు ఎన్నో సమస్యలను నిత్యం ఎదుర్కొంటూ వాటి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు పోలీస్ స్టేషన్‌కు వస్తారు. ఫిర్యాదుదారులు

కొరవ 13వ పేజీలో




ఆర్యా!

మా దైవం డా॥ వల్లూరు రామిరెడ్డిగారు M.B.B.S., D.Ch., (M.D.),

రిటైర్డ్ జిల్లా వైద్యశాఖాధికారి మరియు మాజి ప్రెసిడెంట్ PACS, వీరంపల్లి.

తే 23-6-2001 ది శనివారం రాత్రి 9 గం॥ 44 ని॥లకు స్వర్గస్థులైనారు.

తే 10-7-2001 ది మంగళవారము శిలోద్వాసన

తే 11-7-2001 ది బుధవారము ఎత్తురేవు

వీరంపల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.


ఇట్లు

వల్లూరు రవీంద్ర కుమార్ M.Sc. (Agrl.)
వల్లూరు కామాక్షి
వల్లూరు లక్షిత
వల్లూరు వెంకట్ రుత్విక్

వల్లూరు రమణారెడ్డి
వల్లూరు రాజేశ్వరమ్మ
వల్లూరు భాస్కరరెడ్డి - పద్మ
వల్లూరు మోహన్‌రెడ్డి - పుష్ప
వల్లూరు శ్రీనివాసులురెడ్డి - వాణి


సోమవరపు సుధాకర్‌రెడ్డి
సోమవరపు నిర్మల
సోమవరపు శ్వేత
అత్తిపల్లి కిషోర్ బాబురెడ్డి
అత్తిపల్లి శిల్ప
అత్తిపల్లి వెంకట్ నివృత్‌రామ్‌రెడ్డి

ఉమ్మారెడ్డి చంద్రశేఖరరెడ్డి
ఉమ్మారెడ్డి భారతి
ఉమ్మారెడ్డి స్నిగ్ధ
ఉమ్మారెడ్డి విశ్వధ


రక్షిత నీటి పథకం
చక్కని రహదారులు
విద్యా మరియు మహిళ సంక్షేమం
100
కాంగ్రెస్ పార్టీ ZPTC మరియు MPTC అభ్యర్థులకు
హస్తం
గుర్తుపై తమ ఓటు ముద్ర
వేసి అత్యధిక మెజారిటీతో
గెలిపించ ప్రార్థన.









నిష్కళంకుడు,
ప్రజాసేవే పరమావధిగా
సంగం మండలం ZPTCకి
పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# శ్రీ తుంగా దయాకర్ రెడ్డి

గారికి

# హస్తం

గుర్తుపై తమ ఓటు ముద్రవేసి
అత్యధిక మెజారిటీతో
గెలిపించ ప్రార్థన

**పోలింగ్ తేది : 12.7.2001**

కాంగ్రెస్ పార్టీ MPTC అభ్యర్థులకు **హస్తం గుర్తుపై**
ఓటు ముద్రవేసి గెలిపించ ప్రార్థన.

Space Donated by Leburu Sreedhar Reddy, Nellore.

# బుచ్చిలో 'ఖాకీ'ల కీచకపర్వం

ప్రజల మాన ప్రాణాలు కాపాడవల్సిన పోలీసులే కీచకులుగా మారి ధర్మానికి నిలయంగా వుండాల్సిన పోలీస్‌స్టేషన్‌ను కామకేళీ మందిరంగా మార్చారు. పరమ నీచపు పనికి పాల్పడిన ఈ ప్రబుద్ధులు ఈ వ్యవహారం బయటపెడితే ఈ లోకంలో లేకుండా చేస్తామని బాధితురాలైనమహిళను భయపెట్టారట. జూన్ 19తేదీ రాత్రి 11 గంటల సమయంలో బుచ్చిరెడ్డి పాళెం కాంతినగర్‌కు చెందిన ఒక మహిళను వ్యభిచార నేరం మీద కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డులు వాసు, బాపనయ్య స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ మహిళ ఆ సమయంలో పెద్దబ్బుడి బంగలా ప్రక్కన నడిచి వెళ్తుండిందట.

**జిల్లావార్తలు**

స్టేషన్‌లో అర్థరాత్రి రంగు, రూపు వున్న మహిళ వుండేసరికి ఖాకీల్లోని రాక్షసుడు నిద్రలేచాడు. కేసు లేకుండా చేస్తామని తమ కోరిక తీర్చమని మహిళను బలవంత పెట్టారట. ససేమిరా అనేసరికి స్టేషన్‌లో రాక్షసంగా ఒకరి తర్వాత మరొకరు ఆమెపై పడి తమ కోరిక తీర్చుకొన్నారట. ఈ సమయంలో ఆ మహిళ దగ్గర ఉండిన వంద రూపాయలతో బ్రాందీ తెప్పించుకొని మరింత విజృంభించారట. ఇంత నీచపు పనికి పాల్పడిన వారిని కటకటాల వెనక్కు పంపాల్సిన బుచ్చిపోలీసు అధికారులు, మహిళ బంధువులను పిలిచి విషయం

తరువ 13వ పేజీలో



బోగోలు మండలంలోని సిద్ధనపాళెంలో ప్రచారం చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి బీద మస్తాన్‌రావుకు హారతి ఇచ్చి ఆశీర్వదిస్తున్న మహిళ.

# ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకుందాం

జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్ కోరారు. 4తేది జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జడ్పీటసి స్థానానికి పోటీ చేసే అభ్యర్థి లక్ష రూపాయలు, ఎమ్పీటిసికి పోటీ చేసే అభ్యర్థి 50వేల రూపాయలే ఖర్చు పెట్టాలని ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో స్పష్టం చేసి వున్నట్లు చెప్పారు. అభ్యర్థులు పోలింగ్ ఏజంట్లుగా ఆయా మండలానికి సంబంధించిన వారినే నియమించుకోవాలని, రౌడీ షీట్లు, నేర చరిత్ర కల్గిన పోలింగ్ ఏజంట్లను నియమించుకోవద్దన్నారు. ప్రభుత్వ భవనాలు, ఆస్తులు, బహిరంగ స్థలాల్లో వాల్‌పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగులు

**కలెక్టర్**

ఏర్పాటు చేయవద్దన్నారు. రెండరు ఓట్లు 2శాతం మించినట్లయితే ఆ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి రీపోలింగ్‌కు ఆదేశించే అధికారం ఎన్నికల కమీషన్‌కు వుందన్నారు. జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఓటర్లను ప్రలోభపెట్టరాదన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ పరిధిలో 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.రావత్, ఎఎస్పీ రవి కుమార్ మూర్తి, జిల్లా పరిషత్ సిఇఓ వెంకటేశ్వర్లు, రాజకీయపార్టీలకు చెందిన సి.వి.శేషారెడ్డి, గడ్డం లక్ష్మీనారాయణ, పాపారావు, టి.పి.భాసురాజు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# వెన్నుపోట్లు భరించలేకపోయా!

రక్తసంబంధీకుల వెన్నుపోట్ల వల్లే తాను రాజకీయంగా ఎదగలేకపోయానని నల్లపరెడ్డి రాజేంద్రకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. 1తేది అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 'జమీన్ రైతు' విలేఖరితో మాట్లాడారు. స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చనిపోయే సమయానికి కాంగ్రెస్ పార్టీలోనే వున్నారు. అందువల్ల తెలుగుదేశంలో చేరవద్దని కుటుంబ సభ్యులందరికీ నేను చెప్పాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎందువల్లనో మా కుటుంబం మీద కోపం. ఆయనే మా నాన్న తెలుగుదేశం పార్టీ వీడి బయటకు రావడానికి ముఖ్య కారకుడు. ప్రస్తుతం జిల్లాలో మా కుటుంబం అవసరం వుంది కాబట్టి ముష్టిగా ప్రసన్నకుమార్ రెడ్డికి కోవూరు

**రాజేంద్ర**

ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినట్లు చెప్పారు. నా తల్లి వంటి కాంగ్రెస్ పార్టీలోకి మళ్లీ వచ్చాను. తల్లి ప్రేమను చవిచూస్తున్నానన్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల

తరువ 13వ పేజీలో


## ఓటరు మహాశయులకు విజ్ఞప్తి






కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డిగారి నాయకత్వంలో

బోగోలు Z.P.T.C. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న,

విద్యావంతుడు, అందరికీ అందుబాటైన

## శ్రీ వంకి పెంచలయ్య గారికి



హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటుముద్రవేసి,

అత్యధిక మెజారిటీతో గెల్పించవలసిందిగా

ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

పోలింగ్ తేది 12.7.2001

... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

Space Donated by Bogolu Mandal Congress Party

# అందాలతోనే ఆరేళ్ల పయనం

చూడచక్కని ముఖం, మత్తెక్కించే అవయవ సౌష్టవంతో ఉన్నరాశి గత ఆరేళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతున్నా మంచి క్రేజు రాలేదు. ఈ విషయమై రాశి వివరిస్తూ ఆరేళ్లుగా హీరోయిన్‌గా స్థాయి పెరగకపోయినా తగ్గలేదని సరి చెపుతోంది. ఆరేళ్ల నుండి హీరోయిన్‌గా బిజీగా వుండగలిగానంటే స్థాయి తగ్గలేదను కొంటున్నాను. ఇంత కాలం హీరోయిన్‌గా కొనసాగడానికి నాకు లభించిన, నేను పోషించిన పాత్రలే కారణం. శుభాకాంక్షలు, గోకులంలో సీత వంటి చిత్రాల్లో హీరోయిన్‌కు ప్రాధాన్యత

**రాశి**

గల పాత్రలు నా కెరీర్ తొలిరోజుల్లో లభించడం వల్ల, కథా బలం గల చిత్రాలలో హీరోయిన్‌గా చేసే అవకాశాలు దొరకడం వల్ల దీర్ఘకాలంగా ఉండగలిగాను. అదే తొలిరోజుల్లోనే గ్లామర్ పాత్రలు చేసివుంటే నా కెరీర్ ఇంత కాలం కొనసాగి వుండేది కాదేమో. మొదట పెర్‌ఫార్మెన్స్ పరమైన పాత్రల చేసి ఆ తర్వాత గ్లామర్ పాత్రలు కూడా చేయడం వల్ల రాశి ఎలాంటి పాత్రకైనా న్యాయం చేయగలదు అనే ముద్రపడింది. ఫలితమే ఈ ఆరేళ్ల ప్రయాణమంది.



రమణ చిత్రంలో రాజేంద్రబాబు, మహి.

# కమల్‌కు తీర జ్ఞానోదయం

కొందరికి ఎన్ని సమస్యలొచ్చినా, ఎన్ని పరీక్షలు వచ్చినా తమకు మానసికంగా ప్రశాంత కూర్చే ప్రదేశానికి వెళ్తె మనసు కుదుటపడుతుంది. ఈ విషయమై బహుభాషా నటుడు కమల్‌హాసన్ వివరిస్తూ నాకు ఏ సమస్య వచ్చినా, మద్రాసులోని మెరీనా తీరానికి సూర్యోదయానికి ముందే వెళ్లి కూర్చొని ఆలోచించే వాణ్ణి. టీనేజ్‌లో ఈ అలవాటు చాలా ఎక్కువగా వుండేది. సముద్రగర్భంలోంచి సూర్యుడు పైపైకి వస్తున్న దృశ్యాన్ని చూస్తుంటే, సూర్యోదయం తోపాటు జ్ఞానోదయం అవుతున్నట్లు అనిపించేది. అప్పటి వరకూ సమస్య అని అనుకున్న విషయమల్లా, అలామబ్బు తెరలు విడిపోయినంత సులువుగా విడిపోయేది. ఇప్పుడు కూడా సినిమా రూపకల్పనలో ఏదైనా క్లిష్టమైన సన్నివేశమని పించినప్పుడు... సన్నివేశం సరిగ్గా రానప్పుడు సూర్యోదయానికి ముందే సముద్ర తీరానికి వెళ్లి ఆలోచనలలో మునిగి పోతానని వివరించాడు.

**హైదరాబాదు సినిమా వార్తలు**

## ఆంధ్రా భోజనం బహుపసందు!

సినీ హీరోయిన్లు అవుట్ డోర్ షూటింగులకు వెళ్లినప్పుడు ఎక్కడపడితే అక్కడ తిని, విశ్రాంతి తీసుకొంటుంటారు. ఇతర ప్రాంతాల్లో నుంచి వచ్చే హీరోయిన్లు కొత్త వాతావరణం, ఫుడ్ పట్టక తల్లడిల్లి పోతారు. అయితే ఉత్తరాది నుంచి వచ్చిన సాక్షి శివానంద్ మాత్రం ఆంధ్రుల భోజనం మహా పసందు అంటుంది. ఉత్తరాదిలో కేవలం రొట్టెలనే సరిపెట్టుకొనే దాన్ని. ఆంధ్రాకు షూటింగులకు రావడం అలవాటు చేసుకొన్నాక పచ్చళ్లు, కూరలు బాగా ఎంజాయ్ చేస్తూ ఆరగిస్తున్నాను. ముఖ్యంగా గోంగూర పచ్చడి చాలా రుచిగా ఉందని చెబుతోంది. మజ్జిగతో చేసిన పులుసు కూడా మంచి టేస్టుగా వుంటుంది. షూటింగులు లేనప్పుడు నేను తిన్న వంటకాల్ని ఇంట్లో ప్రయోగాత్మకంగా వండుతుంటానంది సాక్షి లొట్టలేస్తూ.

* * *

# పొడుగే పాపమా?

ప్రపంచ సుందరి యుక్తాముఖి ఐదడుగుల 11 అంగుళాల ఎత్తుంటుంది. ఆమె ఎత్తే... ఆమెకు మైనస్ పాయింట్ అని కొందరు ప్రచారం చేస్తుండేసరికి యుక్తాముఖి రుసరుసలాడుతుంది. హిందీ ఫీల్డ్‌లోని హీరోలు అక్షయ్ కుమార్, అనిల్‌కపూర్, హృతిక్ రోషన్, అభిషేక్ బచ్చన్, సునీల్‌శెట్టి పొడవైన వారే. నాకన్నా ముందు ప్రపంచ సుందరులు ఐశ్వర్యరాయ్, సుస్మితా సేన్‌లు పొడుగువారే కదా? వాళ్లు సినీ సామ్రాజ్యాన్ని ఏలడం లేదా అంటుంది. ప్రపంచ సుందరిగా ఎంపికయ్యాక నన్ను 20 మంది నిర్మాతల వరకు కలసి, కథ వివరించి తమ చిత్రాల్లో నటించమన్నారు. వాళ్లు చెప్పిన కథలు నచ్చకే నటించలేదంది. ఇటీవల తాను నటించిన తమిళ చిత్రంలో తన పేరు 'యుక్తాముఖీ... యుక్తాముఖీ' అంటూ సాగే పాట తనకు ఎంతగానో నచ్చినట్లు చెప్పింది.

## సిమ్రాన్ మదిలో దాగిన కోరిక

తన మదిలో చిన్ననాటి నుంచి దాగిన కోరికను హీరోయిన్ సిమ్రాన్

**యుక్తాముఖి**

వెల్లడించింది. సముద్ర గర్భంలోకి వెళ్లి అక్కడే రెండు, మూడు రోజులుండి, హాయిగా అక్కడున్న వింత విచిత్ర జీవజాలంతో కాలక్షేపం చేసి, పగడాలను, ముత్యాలను ఏరుక రావాలని కోరిక. మా నాన్నమ్మ. ఈ విషయం మా నాన్న

కొరవ 13వ పేజీలో


జై యన్.టి.ఆర్. జై తెలుగుదేశం జై చంద్రబాబు





**జిల్లా తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి**

నవయుగకర్త, స్వర్ణాంధ్ర సాధకుడు,
రాష్ట్రఖ్యాతిని ప్రపంచ నలుమూలలా వ్యాపింపజేసిన
మన ప్రియతమ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబునాయుడు** గారి
సారధ్యంలో నెల్లూరు జిల్లాలో MPTC, ZPTC ఎన్నికలలో పోటీ
చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను
సైకిల్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెల్పించి
రాష్ట్ర అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరుచున్నాము.




**నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ**

ఎన్నికల తేది : 12.7.2001

# జన్మజన్మలకు మరువలేనిది మీ ఋణం



శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి
ఒంగోలు పార్లమెంటు సభ్యులు



శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి
కావలి శాసనసభ్యులు





శ్రీ కంభం విజయరామిరెడ్డి
ఉదయగిరి శాసనసభ్యులు



శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు
కావలి మాజీ శాసనసభ్యులు





## కొండాపురం ZPTC సభ్యునిగా

### నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు

మండలంలోని అన్ని రాజకీయ పార్టీల
నాయకులకు, ఆశీస్సులు అందించిన
పెద్దలకు, కార్యకర్తలకు, ప్రజలందరికీ
పేరుపేరునా

**నా కృతజ్ఞతాభివందనములు.**

నాపై మీరు చూపిన ఆదరణను
నమ్మకాన్ని వమ్ముచేయనని... ఎల్లప్పుడూ
మీలో ఒకరిగా, మీ సమస్యలు పరిష్కరిస్తానని
మనవి చేసుకొంటున్నాను.



## బీద రవిచంద్ర

కొండాపురం ZPTC సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి